بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نحمدہٗ ونصلی علیٰ رسولہ الکریم     وعلیٰ عبدہ المسیح الموعود

# Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 04.11.2016 (Telugu)

**మచ జమాఅతుకు మస్జిదులు చాలా అవసరమున్నవి. ఇది అల్లాహ్ గృహము. ఏ గ్రామము, నగరములో మన మస్జిదు నిర్మితమైనదో జమాఅత్ ప్రగతికి పునాది పడినదని భావించుము. ఏదేని గ్రామము లేదా నగరములో ముస్లిములు తక్కువ యున్నవో అక్కడ ఇస్లాం ప్రగతి చెందవలసినచో ఒక మస్జిదు నిర్మించవలెను. అనంతరం అల్లాహ్ సవ్యముగా ముస్లిములను తీసుకొచ్చును. కాని మస్జిద్ నిర్మాణములో స్వచ్ఛమైన ఉద్ధేశము యుండవలెను.**

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 04.10.2016 తేదీన కెనడాలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అత్తౌబహ్ అధ్యాయములోని 19వ సూక్తిని పఠించిరి.

اِنَّمَا يَعۡمُرُ مَسٰجِدَ اللّٰهِ مَنۡ اٰمَنَ بِاللّٰهِ وَالۡيَوۡمِ الۡاٰخِرِ وَاَقَامَ الصَّلٰوةَ وَاٰتَى الزَّكٰوةَ وَلَمۡ يَخۡشَ اِلَّا اللّٰهَ فَعَسٰۤى اُولٰۤـئِكَ اَنۡ يَّكُوۡنُوۡا مِنَ الۡمُهۡتَدِيۡنَ

అహ్మదియ్య జమాఅత్ రిజైనాకు కూడ మస్జిద్ నిర్మించే అనుగ్రహము లభించినది. అల్‌హందులిల్లాహ్. చాలా అందమైన మస్జిద్ ఇది. మాషాఅల్లాహ్. ప్రస్తుతం చుట్టు ప్రక్కల ప్రాంతములలో గల వారిని కలుపుకొని ఇక్కడి జమాఅత్ సంఖ్య 160 గలదు. మస్జిద్ హాల్లలో 400 మంది నమాజ్ చదవగలరు. అవసరమున్నచో వరండాలో కూడ మరో వంద మంది నమాజ్ చదవగలరు. దీని ఖర్చులు కూడ స్థానిక జమాఅత్ చెల్లించినదని లేదా చెల్లించుటకు వాగ్దానము చేసినదని నాకు తెలుపబడినది. వాస్తవానికి ఖర్చు అయిన మొత్తం నగదులోని మూడవ భాగమును ఇద్దరు వ్యక్తులు చెల్లించుటకు ఒప్పుకున్నారు. వీరిలో ఒకరు మన డా॥ షంసుల్ హఖ్ షహీద్ గారి వివధవరాలు యున్నారు. నగదు అని నేనెందుకు అన్నానగా మస్జిద్ నిర్మాణము మొదలైనప్పుడు కాంట్రాక్టర్లను సంప్రదించగా వచ్చిన అతి తక్కువ టెండర్ 2.8. మిలియన్లదై యుండెను. వీటిలో మిగతా ఖర్చులను కలుపుకొని 3.5. మిలియన్ డాలర్ల వరకు ఖర్చు చేరుచుండెను. కాని మస్జిద్ నిర్మాణమునకు మొత్తం నగదు 1.6 మిలియన్ డాలర్లు ఖర్చు అయినవి. ఇప్పుడొక ప్రాపంచికుడు ఈ విషయమును విని ఆశ్చర్యమునకు లోనగును. కాంట్రాక్టర్ల టెండరు కంటే సగం నగదులో మస్జిద్ ఎలా పూర్తి అయినది. నిస్సందేహముగా ఒక ప్రాపంచికుడు దీనిని అంచనా వేయలేడు. ఎందుకనగా త్యాగము ఏమిటో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅతు త్యాగముల ఏ ప్రామాణికమును ఏర్పచినదో అతను అంచనా వేయలేడు. ప్రాణము, సమయమును త్యాగము చేయు ఉదాహరణలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్‌లో కనిపించును. ప్రతి చోట ఈ స్వభావము అహ్మదియ్య జమాఅత్‌ది, పాకిస్తాన్ అహ్మదీయులైనను ప్రాణము, ధన త్యాగములు చేయుదురు. ఆఫ్రీకా అహ్మదీయుల వద్ద ధనము లేకున్నను సమయమును త్యాగము చేసి లేదా తమ వద్ద యున్న ప్రతి దానిని త్యాగము చేసి మస్జిదుల, జమాఅత్ పనులకు తమను తాము ప్రవేశపెట్టెదరు. ఇండోనేషియా అహ్మదీయులైనను, యూరప్ అహ్మదీయులైనను లేదా ఇక్కడి కెనడా నివాసులైన అహ్మదీయులైనను లేదా ప్రపంచములో ఎక్కడ యున్నవారైనను త్యాగము చేయుటకు అల్లాహ్ తఆలా వారిని అనుగ్రహించెను. ఎందుకనగా అల్లాహ్ తఆలా అభీష్టమును పొందుటకు వారు తమ ఉద్ధేశముగా చేసుకొనిరి. ఈ మస్జిద్ నిర్మాణములో సగం కంటే ఎక్కువ నగదును మిగిల్చుకున్న విషయములో సిస్కాటౌన్‌లోని ముగ్గురు సోదరులు నిర్మాణ రంగములో యున్నారు. వారు ఉచితంగా తమ సేవలు సమర్పించినారు. ఈ విధముగా నగదు మగిలినది. ఇలాగే ఇతర సేవకులు కూడ పాల్గొన్నారు. కాంట్రాక్టర్లు అయిన ఈ సోదరులకు నాలుగవ కాంట్రాక్టరు ద్వారా సహాయము లభించినది. అతన్ని బహుశా ఈ

కార్యము కొరకే అల్లాహ్ తఆలా ఇక్కడికి పంపియుండెను. టొరంటూలో వారి పని ముగిసినందున ఇక్కడికి వచ్చిరి. వీరందరు కలిసి ఈ పనిని చేసినారు. ఇతర సేవకులు ఇక్కడి రిజైనా స్థానికులు, సిస్కాటౌన్ నుండి కూడ వచ్చినారు, కేల్గిరి నుండి కూడ వచ్చినారు. ఎడ్మిన్టన్ నుండి కూడ వచ్చినారు. టొరంటూ నుండి వచ్చినారు. వీరిలో ఖుద్దామ్ (నవయువకులు), అన్సార్ (వృద్ధులు) కూడ యున్నారు. ఏ ఏ విభాగములలో జమాఅత్ నిపుణులు లేరో ఆయా విభాగాలను వీడి మిగతా పనులన్ని ఈ కాంట్రాక్టర్లు, సేవకులే చేసినారు. ప్రాపంచిక కాంట్రాక్టర్లు ఈ విషయమును ఆలోసించలేరు కూడ. కాని వీరు తమ రూపాయలు, సమయమును లెక్క చేయలేదు. స్త్రీలు కూడ ఈ సేవకులకు ఆహారమును ఏర్పాటు చేయడమే కాక ధన త్యాగము చేసి ఈ మస్జిద్ నిర్మాణములో పాల్గొని వారు కూడ ఇందులో భాగస్వాములైరి. సుమారు 4 వేల 5 వందల గంటలు సేవకులు ఉచితంగా పని చేసినారని నాకు తెలుపబడినది. నేను చెప్పినట్లు ప్రతి చోట ఈ స్ఫూర్తి అల్లాహ్ తఆలా కృపానుసారము అహ్మదీయులలో కనిపించును. ఒక వైపు ముస్లిములు వరుసగా ప్రపంచములో అశాంతిని వ్యాపించుటకు నిగ్నమైయుండగా మరో వైపు అభివృద్ధి చెందిన, ప్రాపంచిక ప్రాధాన్యతలు పెరిగిన దేశములో నివసించుచు కూడ అల్లాహ్ తఆలా గృహము కొరకు తమ ధనము, సమయమును అహ్మదీ ముస్లిములు త్యాగము చేయుచున్నారు. ఎందుకనగా అల్లాహ్ తఆలా గృహమును నిర్మించిన వారు స్వర్గములో గృహము తమ కొరకు నిర్మించుకొందురని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపినారు. ఎందుకనగా ఈ కాలపు ఇమామ్ ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుడు తనను విశ్వసించేవారితో ఇట్లనిరి. ఇస్లాం అందమైన సందేశమును ప్రపంచములో వ్యాపింపజేయుటకు, ఇస్లాం స్వచ్ఛమైన, అందమైన చిత్రమును చూపించుటకు మస్జిద్ నిర్మించుము.

మస్జిద్ ప్రాముఖ్యతను తెలుపుచు ఒక చోట హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మన జమాఅతుకు మస్జిదులు చాలా అవసరమున్నవి. ఇది అల్లాహ్ గృహము. ఏ గ్రామము, నగరములో మన మస్జిదు నిర్మితమైనదో జమాఅత్ ప్రగతికి అక్కడ పునాది పడినదని భావించుము. ఏదేని గ్రామము లేదా నగరములో ముస్లిములు తక్కువ యున్నవో అక్కడ ఇస్లాం ప్రగతి చెందవలసినచో ఒక మస్జిదు నిర్మించవలెను. అనంతరం అల్లాహ్ స్వయముగా ముస్లిములను తీసుకొచ్చును. కాని మస్జిద్ నిర్మాణములో స్వచ్ఛమైన ఉద్ధేశము యుండవలెను. సదుద్ధేశముతో మస్జిద్ నిర్మించు నియమము గలదు. కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే దీనిని చేయవలెను. స్వార్ధములు లేదా మరే ఉద్ధేశము ఇందులో యుండకూడదు. అప్పుడు అల్లాహ్ తఆలా శుభము కలిగించును.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కోరికను పూర్తి చేయుటకు మనము ప్రయత్నించవలెను. కాని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రస్తావించిన నియమమును కూడ దృష్టిలో యుంచుకోవలెను. అనగా వినమ్రత కలిగియుండవలెను, కేవలం తాత్కాలిక ఉత్సాహము, ఉద్రేకము పనికిరాదు. కేవలం మంచి మస్జిద్ నిర్మాణము మాత్రమే దృష్టిలో యుండకూడదు. దాని ఉద్ధేశములను కూడ పూర్తి చేయవలెను. కేవలం పేరు ప్రతిష్టల కొరకు మాత్రమే మస్జిద్ నిర్మించకూడదు. ఒక పోటీ కొరకు ఇంత ధనము త్యాగము చేసినాము, తమ సమయము కేటాయించినాము అను ఉద్ధేశము కాకూడదు. అల్లాహ్ కొరకు మాత్రమే మస్జిద్ నిర్మించవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఈ శుభములను చూసి కృతజ్ఞతల భావములతో నిండియున్నాము. అల్లాహ్ తఆలా తమకు ఒక మస్జిద్ అనుగ్రహించినాడని ఇక్కడి నివాసకులు కూడ అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలపుటకు కృషి చేయవలెను. ఏకైక అల్లాహ్‌ను ఆరాధించుటకు అల్లాహ్ తఆలా గృహము వారికి లభించినది. నిస్సందేహముగా ఇది అల్లాహ్ తఆలా గృహమే. కాని అల్లాహ్ తఆలా తన లాభము కొరకు ఈ గృహమును నిర్మించలేదు. దీనితో ప్రజలకే లబ్ధి కలుగును. ఇందులోకి వచ్చేవారికి లాభము కలుగును. నిశ్చయముగా ఇది అల్లాహ్ తఆలా గొప్ప ఉపకారము. ఇందుకు మనమెంత కృతజ్ఞతలు తెలిపినా తక్కువే అగును. మస్జిద్ నిర్మాణములపై కృతజ్ఞతలు తెలుపే పద్ధతిని నేను పఠించిన సూక్తిలో అల్లాహ్ తఆలా తెలిపెను. అల్లాహ్ తఆలా ఇట్లనెను. దాని అనువాదము ఇట్లు గలదు. అల్లాహ్‌ను, పరలోక దినమును విశ్వసించి, ప్రార్ధనలు (నమాజ్) సలుపుచు, దానములు (జకాత్) చేయుచు, అల్లాహ్‌కు తప్ప ఎవనితో భయపడని వాడే అల్లాహ్ మస్జిదులలో చేరుటకు అర్హుడు, మీరు

తొందరలో మార్గదర్శనము పొందిన వారిలో పరిగణింపబడురు.

అల్లాహ్ తఆలాపై విశ్వాసము, పరలోక దినముపై విశ్వాసము కలిగియుండుట విశ్వాసుడు, ముస్లిమ్ అగుటకు ప్రాథమిక నిబంధన. కనుక ఇది తప్పనిసరి. నమాజ్ సలుపుట కూడ తప్పనిసరి అని అల్లాహ్ తఆలా అనెను. నమాజ్ సలుపుట అనే విషయము ఏమిటి ? ఐదు పూటలు నిర్ణీత సమయములో సామూహిక నమాజ్ సలుపుటయే. నామాజ్‌ను సలుపుట అనగా నమాజ్ సలుపుట సామూహిక నమాజ్ చేయుట. అనంతరం జకాత్ విషయము గలదు. జకాత్ ఏమిటి ? తన ధనమును అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేసి శుద్ధి చేయుటయే జకాత్. అహ్మదీయులు అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ త్యాగములో చాలా ముందున్నారు. కాని నమాజ్ సలుపుట, సామూహిక నమాజ్ సలుపుటలో ప్రతి చోట అలసత్వము గలదు. వాస్తవానికి ఇది ప్రాథమిక విషయము. ఇటువైపు శ్రద్ధ చూపవలెను. జకాత్ గురించి కూడ నేను స్పష్టముగా చెప్పుచున్నాను. ఒకటి ఇందులో సాధారణ జకాత్ గలదు. రూపాయిలు బ్యాంకులలో యున్నను లేదా తన వద్ద యున్నను ధనికుడైన ప్రతి వ్యక్తి కర్తవ్యము ఇది. ఒక పెద్దె నగదు సంవత్సరమంతా పడి యుండును. కొందరి వద్ద స్వర్ణము, వెండి పడియుండును. బాధ్యులైన కొందరిపై జకాత్ తప్పనిసరి. పెద్ద పెద్ద డేరి ఫామ్‌లు యున్నవారిపై జకాత్ విధిగావించినది. ఈ జకాత్‌లో స్త్రీలు, పురుషులందరు గలరు. ఇందుకు నిర్ణీత నిసాబ్ గలదు. దానిని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నియమించినందున వారి కాలము నుండే కొనసాగుచున్నది. జకాత్ గురించి నేను చెప్పదలచిన మరో విషయమేమనగా ఇటువైపు స్త్రీలు కూడ ప్రత్యేక శ్రద్ధ చూపవలెను. ఇక్కడికి వచ్చినందున ఆర్థిక స్థితిగతులు మెరుగుపడినందున చాలా బంగారపు ఆభరణములు యుండును. పెద్ద వయస్కురాళ్లు, చిన్న వయస్కురాళ్లు అయిన స్త్రీలను పెద్ద పెద్ద బంగారపు కడియములు ధరించి యున్నట్లు నేను చూసినాను. నిస్సందేహముగా ధరించవచ్చును. ఇది అందము. అల్లాహ్ తఆలా దీనిని అనుమతించినాడు. కాని జకాత్ చెల్లించుట విధిగావించనైనది. మస్జిదులకు హాజరై వాటిని జనావాసములుగా మార్చుట జమాఅత్ పదవిదారులు, ఉప శాఖల పదవిదారులపై మొట్ట మొదటి బాధ్యత గలదు. జమాఅత్ ధనము, సమయమును త్యాగము చేసినందుకు శాశ్వత పుణ్యము పొందుటకు పదవిదారులు, ప్రతి అహ్మదీ ప్రయత్నించి ఇప్పుడు మీ సంఖ్య కంటే మూడు రెట్లు పెద్దగా యున్న ఈ మస్జిదును చిన్నదిగా చేయవలెను. నమాజ్ చేసేవారు పెరిగినప్పుడు, జమాఅత్ సంఖ్య పెరిగినప్పుడు మస్జిదులు చిన్నవిగా మారును. జమాఅత్ సంఖ్యను పెంచుటకు ప్రచారము చేయుట చాలా అవసరము.

హ్రజత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మన జమాఅత్ సభ్యులు ఆదర్శముగా మారి చూపవలెను. మన జమాఅత్‌లో చేరి చెడు ఆదర్శమును చూపిన వ్యక్తి జమాఅత్‌ను అపనిందకు గురి చేయును. మమ్ములను కూడ నిందించుటకు కారకుడగును. చెడు ఆదర్శము వలన ఇతరులకు ద్వేషము ఏర్పడును. మంచి ఆదర్శముతో ప్రజలు ఆకర్షితులగుదురు. వారిట్లనిరి. కొందరి ఉత్తరములు మాకు చేరును. వారిట్లు వ్రాస్తారు. నేనిప్పటి వరకు మీ జమాఅత్‌లో చేరలేదు. కాని మీ జమాఅత్‌లోని కొందరి వ్యక్తులను చూచి మీ జమాఅత్ బోధన తప్పక పుణ్యమైనదని నేను అంచనా వేయగలను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రపంచమును వినాశనము నుండి రక్షించుట నేడు అహ్మదీయుల కర్తవ్యము. కాని మన అడుగులు ముందుకు పడుట ఇందుకు నిబంధన గలదు. వారిట్లనిరి. ఒక వ్యక్తి కొరకు కూడ లక్షల ప్రణాలను రక్షించపబడును. ప్రపంచమును రక్షించుట ప్రతి అహ్మదీయుని కర్తవ్యము. ప్రపంచము దేవున్ని మరచిపోవుచున్నందున ప్రపంచమును రక్షించుట మన బాధ్యత. ప్రవర్తనల పరంగా మెరుగైన కొందరు మా ప్రవర్తనలు ఉత్తమముగా యున్నవి కనుక ధర్మమును మనమెందుకు విశ్వసించాలని అంటారు. రోజువారి జీవితమును బట్టి ప్రవర్తనలు మంచిగానే యుండును. ఉదాహరణకు ఒకరి హక్కులను ఉల్లఘించరు. కాని స్వాతంత్ర్యము పేరున కొన్ని విధాలా ప్రవర్తనలు కనుమరుగైనవి. చట్టము కూడ వారికి రక్షణ కలిపించుచున్నది. ప్రపంచము అల్లాహ్ తఆలాను పూర్తిగా మరచిపోయినది. ఇటువంటి పరిస్థితిలో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్‌లో చేరిన మనము మన విలువలను మరచిపోయి అల్లాహ్ తఆలాను మరచిపోయి, ఇస్లామీయ

ప్రవర్తనలు మరచిపోయి ప్రపంచము వెనుక పడినచో ప్రపంచమును ఎవరు సంస్కరింతురు. ఆయా ప్రజలు వచ్చి చేరుతారని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో అల్లాహ్ తఆలా వాగ్దానము గలదు. కాని మనము దూరమైపోతాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం చెప్పినట్లు నేడు కూడ ప్రతి అహ్మది తన బాధ్యతలను సరియైన రీతిలో నిర్వర్తించుటకు తన ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది. మస్జిద్ నిర్మించినామని మాత్రమే ఆనందపడకూడదు. అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లు వారిని, హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకము నీడన చేరేవారి సంఖ్యను పెంచాలని మన లక్ష్యము కావలెను.  మన అడుగులు ముందుకు పడనిదే ఇది సాధ్యము కాదు. మనలోని ప్రతి ఒక్కరు సొంతవారి కిరకు, ఎదుటి వారి కొరకు ఆదర్శము కావలెను. ఎవరిని బాధించకూడదు. సొంతవారి, ఇతరుల హక్కులను చెల్లించవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. తన కొరకు, తన సంతానము కొరకు, భార్యా పిల్లల కొరకు, బంధువుల కొరకు, మా కొరకు కూడ కరుణామయులుగా మారవలెను. విమర్శించే అవకాశము వ్యతిరేకులకు ఇవ్వనే ఇవ్వ కూడదు. మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ బాధను మనలోని ప్రతి ఒక్కరు గుర్తించవలెను. జమాఅత్ ప్రతిష్ట కొరకు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మంచి నామము కొరకు తమ ఆదర్శములను చూపవలెను. అల్లాహ్ తఆలా ఇందుకు మనలను అనుగ్రహించుగాక! మన రేపటి దినము నేటి కంటే మెరుగుకాక! మా తల్లిదండ్రులు ఏ త్యాగములు చేసి మస్జిదులు నిర్మించిరో, ప్రచారము చేసిరో ధర్మముపై నిలవాలని పిల్లలకు బోధించిరో, నిజమైన ధనమును వారి కొరకు వీడిరో దానిని మన పిల్లలు అర్థము చేసుకొనుగాక! అనంతరం భావి తరాలు వారి తరువాత వచ్చే వారిలో ఈ భావములను నెలకొల్పుదురు గాక! ఈ పంరంప ఇలాగే కొనసాగుగాక! అల్లాహ్ తఆలా శుభములను మన భావితరాలు కూడ పొందుదురు కాక! అల్లాహ్ తఆలా ఇలాగే చేయుగాక! (ఆమీన్)

☆☆☆

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................